# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు

**1.** రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే లక్ష్యంతో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఆరోగ్య రక్ష' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించింది?

ఎ) 2014, జూన్ 8 బి) 2015, జనవరి 1

సి) 2016, జనవరి 1 డి) 2017, జనవరి 1

**2.** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జాతీయ ఆహార భద్రత చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2013 నవంబరు బి) 2014 నవంబరు

సి) 2015 నవంబరు డి) 2016 నవంబరు

**3.** 'స్వాస్థ్య విద్యావాహిని' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది? (ఈ కార్యక్రమం ద్వారా పదినెలల పాటు ప్రతిరోజూ 446 వైద్య విద్యార్థుల బృందాలు గ్రామాల్లో పది లక్ష్యాలతో పర్యటించి, స్థానికులకు పరిసరాల పరిశుభ్రత, అనారోగ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తాయి.)

ఎ) 2016, సెప్టెంబరు 24 బి) 2016, అక్టోబరు 24

సి) 2016, నవంబరు 14 డి) 2016, డిసెంబరు 24

**4.** కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛ్ స్వస్థ్ సర్వత్ర' కార్యక్రమాన్ని ఏ రోజున ప్రారంభించింది? (పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం ద్వారా మరింత మెరుగైన ఆరోగ్యాన్ని సాధించాలనేది ఈ కార్యక్రమ లక్ష్యం.)

ఎ) 2014, డిసెంబరు 29 బి) 2015, జనవరి 1

సి) 2016, డిసెంబరు 29 డి) 2017, జనవరి 1

**5.** పేద హిందువులను తిరుమలతోపాటు ప్రముఖ ఆలయాలకు ఉచితంగా తీసుకువెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం?

ఎ) దివ్య దర్శనం బి) పుణ్య దర్శనం సి) ధర్మ దర్శనం డి) దైవ దర్శనం

**6.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగో విడత జన్మభూమి కార్యక్రమాన్ని 2017లో ఎప్పుడు నిర్వహించింది?

ఎ) జనవరి 2 – 11 బి) ఫిబ్రవరి 2 – 11 సి) మార్చి 2 – 11 డి) ఏప్రిల్ 2 – 11

**7.** డిజిటల్ చెల్లింపుల కోసం కేంద్ర ప్రభుత్వం 'భీమ్ (బీహెచ్ఐఎం – భారత్ ఇంటర్‌ఫేస్ ఫర్ మనీ) మొబైల్ యాప్‌ను ఎప్పుడు ప్రారంభించింది?

ఎ) 2016, సెప్టెంబరు 30 బి) 2016, అక్టోబరు 30

సి) 2016, నవంబరు 30 డి) 2016, డిసెంబరు 30

**8.** 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?

ఎ) 2014, మే 26 బి) 2014, అక్టోబరు 2 సి) 2015, అక్టోబరు 2 డి) 2016, అక్టోబరు 2

**9.** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసంఘటిత రంగ కార్మికుల కోసం చంద్రన్న బీమా పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2016, అక్టోబరు 2న ఎక్కడ ప్రారంభించారు?

ఎ) విశాఖపట్నం బి) అనంతపురం సి) తిరుపతి డి) నెల్లూరు

**10.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 రాష్ట్రాల్లోని 22 మార్కెట్లతో ఈ-నామ్ (ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్) పోర్టల్‌ను దిల్లీలో ప్రయోగాత్మకంగా ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 2016, జనవరి 1 బి) 2016, ఏప్రిల్ 14 సి) 2017, జనవరి 1 డి) 2017, ఏప్రిల్ 14





www.eenadupratibha.net

**11.** 'గ్రామ్ ఉదయ్ సే భారత్ ఉదయ్ అభియాన్' (గ్రామ స్వపరిపాలన కార్యక్రమాన్ని 2016లో ఎవరి 125వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య ప్రదేశ్‌లోని మౌ గ్రామంలో ప్రారంభించారు?

ఎ) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బి) మహాత్మాగాంధీ

సి) లాల్‌బహదూర్ శాస్త్రి డి) వల్లభాయ్ పటేల్

**12.** దళిత, గిరిజన వర్గాల్లోని పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు ఇచ్చేందుకు ఎంత మొత్తం ప్రారంభ పెట్టుబడితో జాతీయ ఎస్సీ/ ఎస్టీ హబ్‌ను ఏర్పాటు చేశారు?

ఎ) రూ. 390 కోట్లు బి) రూ. 490 కోట్లు సి) రూ. 590 కోట్లు డి) రూ. 690 కోట్లు

**13.** భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే రీతిలో ప్రజల మధ్య చైతన్యం పెంపొందించడానికి ఉద్దేశించిన 'ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని 2016లో ప్రధాని మోదీ ఎవరి జయంతి సందర్భంగా ప్రారంభించారు?

ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్ బి) మహాత్మా గాంధీ

సి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ డి) బాబూ జగ్జీవన్‌రామ్

**14.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) స్టాండప్ ఇండియా పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2016, ఏప్రిల్ 5న నోయిడాలో ప్రారంభించారు.

బి) దళిత నేత, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.

సి) ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీలు, మహిళా వ్యాపారులకు ప్రతి బ్యాంకు శాఖ రూ. 10 లక్షల నుంచి రూ. కోటి వరకు రుణాలు ఇవ్వాల్సి ఉంటుంది.

డి) పైవన్నీ

**15.** ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు, ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా సాధికార సర్వేను ఏ రోజున చేపట్టింది?

ఎ) 2014, జులై 8 బి) 2015, జులై 8 సి) 2016, జులై 8 డి) 2017, జనవరి 1

**16.** ప్రసవ మరణాలను తగ్గించడానికి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచడానికి ఉద్దేశించిన ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ యోజన (పీఎంఎస్ఎంఏవై) ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?

ఎ) 2016, జూన్ 9 బి) 2016, జులై 9 సి) 2016, ఆగస్టు 9 డి) 2016, సెప్టెంబరు 9

**17.** దేశ పరిపాలన, అభివృద్ధిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మైగవ్ పోర్టల్ (mygov.in) ను ఏ రోజున ప్రారంభించారు?

ఎ) 2014, మే 26 బి) 2014, జూన్ 26 సి) 2014, జులై 26 డి) 2014, ఆగస్టు 26

**18.** ప్రపంచవ్యాప్తంగా 73 దేశాల్లో అమల్లో ఉన్న డీఎన్ఏ సూచిక వ్యవస్థ (డీఎన్ఏ ఇండెక్స్ సిస్టమ్)ను భారత్‌లోనే తొలిసారిగా 2016 ఆగస్టులో ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) తెలంగాణ బి) కర్ణాటక సి) కేరళ డి) ఆంధ్రప్రదేశ్

**19.** రాష్ట్రంలో తక్కువ ధరలకే మందులు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పేరుతో జనరిక్ దుకాణాలను డ్వాక్రా సంఘాల ద్వారా నిర్వహిస్తోంది?

ఎ) అన్న సంజీవని బి) చంద్రన్న సంజీవని

సి) యోగ సంజీవని డి) ఆంధ్ర సంజీవని

**20.** ప్రజా వైద్యానికి ప్రస్తుతం స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)లో 2 శాతం నిధులు కేటాయిస్తుండగా, జాతీయ ఆరోగ్య విధానం – 2017 ప్రకారం దాన్ని ఎంత శాతానికి పెంచారు?

ఎ) 2.5% బి) 3% సి) 3.5% డి) 4%

www.eenadupratibha.net

21. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల లోపు మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ సుప్రీం కోర్టు ఏ రోజున తీర్పు వెలువరించింది?

ఎ) 2014, డిసెంబరు 15　　బి) 2015, డిసెంబరు 15

సి) 2016, డిసెంబరు 15　　డి) 2017, జనవరి 1

22. వయసు ఆధారంగా వచ్చే వైకల్యాన్ని అధిగమించి వృద్ధులు సాధారణ జీవనం గడిపేలా సహకారం అందించాలనే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన 'రాష్ట్రీయ వయోశ్రీ యోజన' పథకాన్ని దేశంలోనే తొలిసారిగా 2017, ఏప్రిల్ 1న ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) కర్ణాటక　　బి) గుజరాత్　　సి) ఆంధ్రప్రదేశ్　　డి) ఉత్తర్ ప్రదేశ్

23. రూ. 8 వేల కోట్ల వ్యయంతో 5 కోట్ల పేద కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్‌ను అందించే ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాన్ని 2016, మే 1న ప్రధాని నరేంద్ర మోదీ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) ఆంధ్రప్రదేశ్　　బి) ఉత్తర్ ప్రదేశ్　　సి) మహారాష్ట్ర　　డి) మధ్యప్రదేశ్

24. పట్టణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఎప్పుడు ప్రారంభించింది?

ఎ) 2017, జనవరి 1　　బి) 2017, ఏప్రిల్ 7　　సి) 2017, జూన్ 2　　డి) 2017, జూన్ 8

25. ప్రభుత్వ పనితీరు, పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, ఫిర్యాదులు నేరుగా ముఖ్యమంత్రికి తెలియజేసేందుకు వీలుగా రూపొందించిన 'ఏపీ సీఎం కనెక్ట్' యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ రోజున ప్రారంభించారు?

ఎ) 2015, ఏప్రిల్ 14　　బి) 2016, ఏప్రిల్ 14

సి) 2017, ఏప్రిల్ 14　　డి) 2016, అక్టోబరు 2

26. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల హాజరు శాతాన్ని పెంచేందుకు 2017, ఏప్రిల్ 17న ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించిన నూతన పథకం ఏది? (ఈ పథకం అమల్లో భాగంగా తొలుత ప్రభుత్వ, ఎయిడెడ్, జడ్పీ, పురపాలక, ఆదర్శ పాఠశాలల్లోని తొమ్మిదో తరగతి విద్యార్థినులకు ఉచితంగా 1.82 లక్షల సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు సీఎం ప్రకటించారు.)

ఎ) బడికొస్తా　　బి) చదువుకుంటా　　సి) పాఠశాల బాట　　డి) బడి బాట

27. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎలా అమలవుతున్నాయి? లబ్ధిదారులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు? అనే అంశంపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వీలుగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన మెగా కాల్ సెంటర్ పేరేంటి?

ఎ) సమస్య – సమాధానం　　బి) పరిష్కార వేదిక

సి) మీ ప్రభుత్వం – మీ కోసం　　డి) మీ కోసం

28. సామాన్య ప్రజలకు విమాన ప్రయాణం అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉడాన్ పథకం కింద తొలి సర్వీసుగా ఏ విమానానికి 2017, ఏప్రిల్ 27న ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు?

ఎ) లఖ్‌నవూ – దిల్లీ　　బి) నాగ్‌పుర్ – దిల్లీ　　సి) సిమ్లా – దిల్లీ　　డి) వారణాసి – దిల్లీ

29. ఆపదలోని మహిళలకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసులు రూపొందించిన మొబైల్ యాప్ ఏది?

ఎ) రక్షణ　　బి) మేమున్నాం　　సి) మీ తోడుగా　　డి) అభయం

30. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పేదలకు 2017 – 18, 2018 – 19 ఆర్థిక సంవత్సరాల్లో ఏడాదికి ఎన్ని లక్షల చొప్పున ఇళ్లను నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

ఎ) లక్ష　　బి) రెండు లక్షలు　　సి) మూడు లక్షలు　　డి) నాలుగు లక్షలు

**31.** వస్తు సేవల పన్ను (జీఎస్టీ) బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏ రోజున ఆమోదించాయి?

ఎ) 2017, మార్చి 16 బి) 2017, ఏప్రిల్ 16 సి) 2017, మే 16 డి) 2017, జూన్ 16

**32.** మాతా శిశు మరణాలను అరికట్టడమే ధ్యేయంగా ఒక్కొక్కరికీ రూ.6,000 చొప్పున ప్రసూతి సాయం అందించే 'మాతృత్వ లబ్ధి కార్యక్రమం' (ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన) ఏ రోజు నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది?

ఎ) 2014, జనవరి 1 బి) 2015, జనవరి 1 సి) 2016, జనవరి 1 డి) 2017, జనవరి 1

**33.** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు, వారికి సత్వర ఉపశమనం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన 'ప్రజలే ముందు' (పీపుల్స్ ఫస్ట్) కార్యక్రమానికి ఏ టోల్ ఫ్రీ నెంబరును కేటాయించారు?

ఎ) 1000 బి) 1100 సి) 1200 డి) 1300

**34.** విదేశీ విద్యా దీవెన పథకంలో భాగంగా మొత్తం ఎంతమంది విద్యార్థులను ఈ ఏడాది ప్రభుత్వ ఉపకార వేతనాలతో విదేశాల్లో చదువుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంపిక చేసింది?

ఎ) 412 బి) 512 సి) 612 డి)712

**35.** అంకుర భారత్ (స్టార్టప్ ఇండియా) పథకాన్ని 2016, జనవరి 16న ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడ ప్రారంభించారు?

ఎ) వారణాసి బి) అహ్మదాబాద్ సి) ఢిల్లీ డి) కాన్పూర్

**జవాబులు**

1-డి; 2-డి; 3-డి; 4-సి; 5-ఎ; 6-ఎ; 7-డి; 8-బి; 9-సి; 10-బి; 11-ఎ; 12-బి; 13-ఎ; 14-డి; 15-సి; 16-బి; 17-సి; 18-డి; 19-ఎ; 20-ఎ; 21-బి; 22-సి; 23-బి; 24-బి; 25-సి; 26-ఎ; 27-బి; 28-సి; 29-డి; 30-బి; 31-సి; 32-డి; 33-బి; 34-సి; 35-సి.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net